# కాశ్మీర మజిలీలు

శ్రీ జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారు

## కేలిబక్ వైఖరి–బస్సులో అలజడి.

యుద్ధము ముగిసినది. యోధప్రవరులు నేల జతికిలపడి ఆయాసము నపనయించుకొనుచుండిరి. అచ్చోనున్న పొడవైన బల్లపై మేము కూర్చుంటిమి. బోండా బల్లమీదికెగబ్రాక నుంకించినాడు. కాని కృతకృత్యుడు కాలేకపోయినాడు. "బ్రదుకు జీవుడా!" అనుకొంటిమి.

ఇంతలో లాహోరునుండి బస్సువచ్చి కట్టెదుట ఆగినది. ఈబస్సు ఎప్పటిదో, ఏచక్రవర్తినాటిదో ఎఱుగుటకు చారిత్రకముగ నెట్టి యాధారములులేవు. కాని అది ఈ యుగమునకు సంబంధించినది కాదని దానిమొగమే చెప్పకచెప్పుచున్నది. యంత్రయుగము భూలోకమున నావిర్భవమున్నే అది పొడసూపియుండును. స్వాయంభువు కాబోలు! దాని వాలకమును చూచినంతనె దాని ప్రత్యేకత దృష్టినాకర్షించి తీఱును. ప్రత్యేకతయందే కదా సహజసృష్టియును నైసర్గికప్రతిభయును ఆత్మప్రకాశమునందును! మిగుల పెద్దదియైన రెండెడ్లబండిపై డబ్బారేకు మూయబడినదనియు, "బస్సు" నామాంతరమున బరగుచు, లాహోరు అమృతసరముల నడుమ పయనమొనరించుచు పెక్కుధక్కాలనుతిని దీర్ఘానుభవ దీర్ఘాయులనంది యుండుననియు గ్రహించుటకు నాకెంతోసేపు పట్టలేదు. ఇట్టి యనుభవమునుపడసి, ఇట్టి యాయుష్కాలమునకు గ్యారంటీ పొందినవారే దీని నెక్కవలెననియు తోడ్తోడనే గ్రహించితిని.

పోయి, దానిలో ప్రవేశించుటకు మన సొప్పలేదు. లాహోరునుంచి వచ్చినపుడీ మాదిరి బస్సుదాపురించలేదు. ఋణంకాయి వలన గదా దీని నాశ్రయింపవలసి వచ్చినదని వగచితిని.

ప్రయాణీకులు కొంద ఱిందుదిగిరి. అనంతర మది ముందుకు సాగిపోయినది. "తక్కిన ప్రయాణీకులను బజారువీథిలో దింపుటకై పోయినది. ఇపుడే తిరిగివచ్చి లాహోరుకు మరలిపోవు"నని దాదాజీ పలికెను.

అపుడెవరో ఒకవ్యక్తి ఈవైపునకు నావైపునకు చిత్తము వచ్చినట్లూగుచు మేమున్నచోటికి వచ్చినాడు. తెరువున నెవ్వరున్నారో ఆతడు వీక్షింపలేదు. ఇష్టానుసారము నడచుటే ఆతనిపని. పసిమై, వికృతమైన ఆగమనికను కాంచి తెరువరులు దూరముగ తొలగిపోవలెను. పోనిచో, వాని పాదముల క్రిందబడి నలిగిపోవలసినదే! మనిషి మహోన్నతకాయుడు. సమున్నతశరీరులే ఈప్రాంతమున తఱచుగ గోచరించుచుండుటచే మిగుల నక్కజపడితిని.

మహాకాయుడే కాని వీని శరీరగ్రథనమున ప్రత్యేకత కొంతకలదు. నిలువుగీతలతో వీని యాకృతిని తయారొనరించి బ్రహ్మ

దేవు డందు పోటుగ, రక్తమాంసములు నింపి యుండును. కావుననే వీనియంగ ప్రత్యంగ ములు కోసుగానున్నవని తలపోసితిని. పెద్ద ట్రయాంగిలుమీది చిన్నట్రయాంగిలువలె వీని మోముపై నాసిక యొప్పినది. పాగా కూడ త్రిభుజాకారములోనే యొప్పుచున్నది. డైమానుచుక్కలను మనుష్యస్వరూపముగా సృష్టికర్త ఎట్లు పేర్చగలిగినాడో! ఆకార మునకు తగినట్లుగానే ఈతడెఱ్ఱకోటు ధరించి నాడు. అందెనో్నతూట్లున్నవి. తాతలనాటి కండ్లజోడు వానిముక్కుతుద వెలయు చున్నది. పైపెదవిపై మొలచిన వాడి కొమ్మలట్లొప్పు పెద్ద మీసములకొసలు సులోచనములలోని అద్దములను సగము వఱకు కప్పివేసినవి. కావున మొగమును దానితో చూడ్కులను కొంచము క్రిందికి వంచియే ఎదుటివారి నీత డుపలక్షించు చుండును.

వాని ముఖవైఖరి మిగుల గంభీరముగ నున్నది. భూమండలమందలి హోదాను మూటగట్టితెచ్చి శిరమున దాల్చిన ట్లాత డగపడినాడు.

రూపుచూపులందు మిగుల నపూర్వముగ నున్న వీని యుద్యోగ మేమైయుండునోయని వీని వైఖరిని తేఱిచూడ దొడగితిని. నా పరిశీలనమునకు పాల్పడుట వాడుకనిపట్టి యుండును. జానెడుదిగువకువంగి సులోచన ములగుండా నొకచూపును నాపై పాఱవేసి "టికెట్'' అని అఱచి అందున్న ఓటికుర్చీపై అటాత్తుగ కూలబడినాడు. కుర్చీ ముందొక మూడుకాళ్ల ప్రాతడ్రాయరుండెను. వీనివడి వలన నదిఎగసి పదిగజముల దూరమున పిల్లి మంత్రమువేసినది. మూడవకాలు సగము విఱిగినది. !"తక్తాఉఠావ్! ఉఠావ్ రే!" (బల్లయెత్తు! ఎత్తరా!)అని ఆతడఱచినాడు. ఎవరినుద్దేశించి ఆతడాహుకుమును జారీచేసి నాడో ఎఱుగను. కాని యీతని "ధూమ ధామము" మాజట్టులో కొంత కలకలమును పుట్టించినది. మొదటివాడు కెవ్వుమనినపుడు ఉలికిపడి బుడంకాయి బోండా యుదరగోళ ముపై మిడతవలె వ్రాలినాడు. కాని బోండా భూస్థాపితమైన విగ్రహమువలె అట్లే చతికిల పడి పిచికిని కోపముతోచూచితలపంకించుచు ''హోం''అని అడవిమృగమువలె దీర్ఘముగా నిముసము సేపు యఱచినాడు. బల్ల ఎగిరి నపుడు బుడంకాయి మఱింత అడలిబోండాపై లంఘించినాడు. ఉద్దేశపూర్వకముగనే ఈ తుంటరి ఇట్లు ప్రవర్తించుచున్నాడని అనుచ రుని దూరముగ, తఱిమివేసితిని. "తక్తా ఉఠావ్!"అని నిమ సమాగి"టికట్ టికట్" అని ఆగంతువు ముమ్మాఱు కెవ్వుమన్నాడు. బల్లనెత్తుట కెవ్వరును ముందుకురాలేదు. తానేలేచిపోయి కాలితో దానిని కుర్చీదగ్గ ఱకు నెట్టించి తాను సుఖాసీనుడై మూడు కాళ్లడ్రాయరును ఉదరశిఖరాగ్రమున ఆన నిచ్చి అందుండి ఎఱ్ఱకాగితముల చిన్నిపుస్తక మునుదీసి "టికెట్ లేలేవ్!" (టికట్ తీసికో!) అని అఱచినాడు. అఱపుతోగాని అతడు మాట్లాడడు కాబోలు. వీని "కేలిబన్"అను పేరు స్థిరపఱచినాను. కూర్చుండిన చోటు

నుండియే "బాబూసాబ్! పైసాలీజీయే! టికట్ దీజీయే!" (అయ్యా! పైకమును తీసికొనండి, టికట్టు ఇవ్వండి)అని బోండా పలికినాడు. ఈతని నెత్తిన లేవనెత్తి వీనిమీఁదికి బుడంకాయిని మరల బురికొలిపి సర్కస్ చూడవలెనని గుమిగూడిన పెద్దలుఒకసీక్కము వేసిరి. వీరిని వారించి పిచికిని దూరముండే నిలిపి బోండా చేతినుండి పైకముగొని టికట్టు కొని వాని కిచ్చితిని. "బాబూజీ అచ్ఛా అద్మీహై"అని అతడు నాకొకసర్టిఫికేటు ఇచ్చినాడు. "లాహోరునకు రెండు టిక్కట్లీయుము"అని యెదురూకలనోటును కుర్చీమీఁది కేలిబర్ చేతికిచ్చితిని. "రిజికీకహా?" (చిల్లరేది?)అని యాతడనినాడు. "క్యామాలుమ్?" (ఏమి తెలియును?)అని దూరమున కట్టుబడియున్న బుడంకాయి అఱచినాడు. కొంతసేపు తడసితిని. క్రమక్రమముగ ప్రయాణీకులు జేరుకొనిరి. టికట్ రేట్లను గుఱించి బేరములు మొదలిడిరి. "భగో! భగో!!" అని వారిని కసరికొట్టి "నోట్ దీజియే! రిజికిహై" (నోటివ్వండి. చిల్లరి ఉన్నది)అని నన్నుద్దేశించి కేలిబర్ అఱచినాడు. వెంటనే వానికి నోటొసగి, అదూరమున నిలిచితిని. కాని టిక్కట్లీవలికూడి పడలేదు. "ఏవి? టిక్కట్లు?"అంటిని. తన్ను గానట్లు ఆతడూర-కొన్నాఁడు. పదినిమిషములు కడచినవి. సమీపమునకుపోయి టిక్కట్లీయవేమి"అని బిగ్గఱగా పలికితిని. ఒకమాఱు బుజములూపి క్రిందికివంగి, మఱల చివాలున లేచి, ఒకవాడిచూడ్కి నాపై నిగిడించి అతడు పక్కననవ్వినాడు. కాని టికట్లు వాని చేతినుండి ఊడిపడలేదు. "క్యాదిల్లక్కీ" (ఏమి పరిహాసము—)అని దాదాజీహుంకరించుచు ముందులను వచ్చినాడు. నేనట్లే సిలిచితిని. రెండు ఎఱ్ఱకాగితపు ముక్కలపై చిన్నిపెన్సలుతో తప్పులతోఁగూడిన హిందీ అక్కరములుగీచి "ఆయునకిమ్ము" అని కేలిబర్ సింగుచేతికీయఁబోయినాడు. సింగు ముందుకురాలేదు. "బాబూసాబ్! ఆబ్ లీజియే!"అని తుదకువాడు టికట్లు నాకే యిచ్చినాడు. కాని మిగిలినసొమ్ము నిచ్చినాడుకాడు. మఱల మిన్నకొనియున్నాఁడు. కేనిబాల్వలె ప్రవర్తించు ఈ కేలిబర్ మీఁదికి బుడంకాయిని పురికొలిపినగాని పని జరుగదని గ్రహించి వానినందుకు నియోగించితిని. కొంతసేపటిలో వాడు నాలుగుఱూకలను తెచ్చి నాకిచ్చినాడు.

బజారునుండి అపుడు బస్సు మరలివచ్చినది. అతికాయులును, మహాకాయులును వడివడిగనందు ప్రవేశించిరి. బస్సుగుండ కానందుల కాశ్చర్యపడితిని. "అందర్ చలియే! అందర్ చలియే!" (లోపల ప్రవేశించండి! లోపల ప్రవేశించండి!") అని దాదాజీ నన్ను హెచ్చరించి నాసామాను లోపలబెట్టినాడు. బిక్కుబిక్కున బస్సులో బ్రవేశించినాను. కొందఱిసాయమున బోండాలోని కెగబ్రాకినాడు. పొట్టిపిచికిసరిగ వాని కెదుట గూర్చున్నాఁడు. కోరచూపులు బోండాపై నిగిడించుచునే యున్నాఁడు. "ఖబడ్దార్!"అని గద్దించి వానిని సమీపమున గూర్చుండ నియోగించి

తిని. దాదాజీసింగు సూరజ్ ప్రభృతుల సెలవుగొని వారుచూపిన సత్కారమునకు నాకృతజ్ఞత దెలిపితిని. పాపము వారు వెళ్ల లేక వెళ్లలేక పలుమారు హృదయపూర్వక మగు కవుంగిలి యొసగి "అచిరములో కలిసి కొందుము గా"కని మెల్లగ నందుండి తరలి పోయిరి.

ఈ మిత్రులను విడుచుటకు నాకుకూడ నెంతో కష్టమయ్యెను. ఈ యాత్రలో నాకు విశేషముగ పరిచితులైన వారాంగ్లవిద్య నెఱుగనివారు. వీరిలో కొందఱు నిరుపేదలు కాని అంతరంగికముగ వీరతులైశ్వర్య సంపన్నులు. మాయమర్మము లెఱుగరు. మన సిచ్చి మాట్లాడెదరు. అతిథి సత్కార మున వీరందెవేసిన చేతులు. సేవయే పరమా వధిగ జేసికొనిన పవిత్రాత్ములు. వీరిని మించిన చుట్టములు నాకులేరు. వీరి నడుమ వసించినపుడు నామనసు పరితోషపూరి తమై యుండెడిది. స్వర్గవాసు లిట్లేయుందు రని మురియువాడను. మనసు దుఃఖపూరిత మైనపుడు పోయి, వీరినడుమ విడియనువ్వి ళ్లూరుచుందును. నేడు క్రుంగియున్న నేమి, కూలియున్న నేమి, భారత పునరుద్ధరణము వీరివలన గాని సుసాధ్యముకాదని గ్రహించి తిని.

జాత్యుద్ధరణము పోరువలన పొసగదని భారతీయులందఱు విశ్వసించుచు నే యున్నారు. కాని యూరక నిలిచిన విజయ ధ్వజ మెగసివచ్చి చేతులబడదు. ఉత్కృ ష్టాశయముల ననుష్ఠింప గంకణము గట్టు కొనిన వారధిక సంఖ్యాకులై గోచరించి నపుడే విజయదుందుభులు చెవులబడును. ఈ యాశయములనుగురించి మహోపా న్యాసము లొసగుచు నే డనేకులు తమ మనికట్టులందలి తోరములను వదులుజేసి సొంతలాభమునకై తెరమఱుగున నెన్నో యెత్తులు వేయుచు ప్రాప్తలాభము దిత హృదయులగుచున్నారు. వీరిలో ననేకులు విద్యాధికులే! పరస్థలనమునకు పాల్పడక, భారత జనయిత్రియే జగద్ధాత్రియని హృదయపూర్వకముగ నమ్మి ఆభక్తిపూరిత చిత్తులై యాదేవియుత్తమాంగముపై గొడుగు పట్టుచున్నవారు పామరులును, నిరుపేదలును. ఆధ్యాత్మిక ప్రబోధమెఱుగక పెద్దపట్టములు చేబట్టిన వారికి వీరిదృష్టాంత ములు అక్కరైన ఆచార్యులు కాజాలును. ఉత్తమాశయములను గుఱించి వీరు ఘోషిం పరు. సహజముగనే సర్గికముగ, నయాచిత ముగ, నప్రయత్నముగ వీనిని వీరాచరించి తీఱుదురు. ఇట్లాచరించుచుంటిమని వీరెఱుగ నైన నెఱుగరు.